తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
06 జూన్ 2026
పేజీలు : 8
Follow :



## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ బి.చంద్రశేఖర్.

నల్లగొండ ప్రతినిధి,జూన్ 5,(జనం సాక్షి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మిగిలి ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన నల్గొండ లోని గొల్లగూడ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాన్ని పరిశీలించారు.గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అద్దాలు, ఎలక్ట్రికల్ వైరింగ్, విండోలు, వాటర్ ట్యాంకులు, నీటి ట్యాపులు, లైటింగ్, తలుపులు, బాత్రూములు, టాయిలెట్లు, కిచెన్ గదులు, తదితర పనులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే గృహ సముదాయం మొత్తాన్ని శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు.లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని , జిమ్, పార్కులు, బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం, జిరాక్స్ సెంటర్, మీ సేవా కేంద్రం, మెడికల్ షాప్, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ ఆదేశించారు. అదేవిధంగా లే అవుట్ బోర్డులు, దిశా నిర్దేశిక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.గృహ సముదాయం పరిసర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, వైకుంఠధామం, క్రీడా మైదానం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, నివాసితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.జిల్లా గృహ నిర్మాణ పీడి రాజ్ కుమార్ ,పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్,కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, కాంట్రాక్టర్ సైదిరెడ్డి, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కొండమల్లేపల్లిలో విషాదం గుండెపోటుతో 13 ఏళ్ల బాలుడు మృతి



**కొండమల్లేపల్లి, జూన్ 5 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో విషాదం జరిగింది. గుండెపోటుతో 13 ఏళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన అందరిని కలచి వేసింది. పసిపిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు వయస్సుతో సంబంధం లేకుండా ఉన్నట్లుండి హఠాత్తుగా కుప్పకూలిపోతున్నారు. తాజాగా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల జగదీష్ పటేల్ కుమారుడు కోట్ల జతిన్ కుమార్ (13) స్థానిక సంస్కృతి పాఠశాలలో ఆరవ తరగతి పూర్తి చేసుకున్నాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో అకస్మాత్తుగా కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందాడు. చిన్న వయసులోనే గుండెపోటుతో కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బంధుమిత్రులు ఆత్మీయులు అభిమానులు అన్ని పార్టీల ముఖ్య నాయకులు చిన్నారి బాలుడిని సందర్శించి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు.13 ఏళ్ల చిన్న వయసులో బాలుడు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం కొండమల్లేపల్లి పట్టణ వ్యాప్తంగా విషాదాన్ని నింపింది. పాఠశాలల ప్రారంభానికి ముందే విధి తల్లిదండ్రులకు జీవితాంతం మరువలేని బాధను విధించింది. చిన్నారి బాలుడు మృతికి పలువురు ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణ కేంద్రంలోని అన్ని పాఠశాలల యాజమాన్యం తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## చెట్లు జీవకోటికి ప్రాణాధారం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
చెట్లను విరివిగా నాటి పెంచితే అవి జీవకోటికి ప్రాణాధారమైతాయని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ లు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా న్యాయమూర్తులు కోర్టు ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లను విరివిగా నరికివేసి చెట్లు లేకుండా చేయడం మూలంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడి వాతావరణంలో వింత పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. చెట్లు లేకపోవడం మూలంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోయి అనేక రకాల సమస్యలకు కారణమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, చేను చలకలలోనైనా చెట్లను విరివిగా పెంచాలని వారు పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, గొట్టె ప్రశాంత్, ధూళిపాల శ్రీనివాసరావు, నాగపాష, సైదా హుస్సేన్, రమేష్, షమీనా, రామ లక్ష్మారెడ్డి, పసుపులేటి వీరు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రేమ జ్యోతి, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శృతిమించుతున్న అధికార పార్టీ నేత ఆగడాలు

### కుదబాక్షపల్లిలో ప్రభుత్వ “బందర్ దొడ్డి” కబ్జా

### కాపాడాల్సిన నేతే ఆక్రమణకు పాల్పడ్డాడని గ్రామస్తుల ఆరోపణ



**మర్రిగూడ, జూన్ 5 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం కుదబాక్షపల్లి గ్రామంలో గ్రామానికి ఉపయోగపడే ప్రభుత్వ “బందర్ దొడ్డి” భూమిని ఓ అధికార పార్టీ నేత అక్రమంగా ఆక్రమించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు అధికార పార్టీ నేత ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండల వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే పేరుతో వ్యవస్థలను ప్రభావితం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.కుదబాక్షపల్లి గ్రామ ఉన్న బందర్ దొడ్డి భూమి దశాబ్దాలుగా గ్రామస్తుల ఉమ్మడి అవసరాలకు ఉపయోగపడుతోంది. దారి తప్పిన పశువులకు , ఇతర సామూహిక కార్యక్రమాలకు ఈ స్థలాన్ని వినియోగిస్తున్నారు. అయితే ఇటీవల ఓ అధికార పార్టీకి చెందిన స్థానిక నేత ఈ భూమిపై కన్నేసి, అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.”ప్రభుత్వ భూమిని, ప్రజా ఆస్తులను కాపాడవలసిన బాధ్యతలో ఉన్నవాడే భక్షకుడిగా మారడం దారుణం” అని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాలపై తన రాజకీయ ప్రభావం ఉపయోగించి, బందర్ దొడ్డిని సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.అధికారులు స్పందించి బందరు దొడ్డిని కబ్జా నుండి విముక్తి కల్పించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరుతున్నారు.

# మొక్కజొన్న రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ప్రభుత్వానికి చింతకానిలో కాంగ్రెస్ నేతల పాలాభిషేకం
- మొక్కజొన్న రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- మండలంలో 6.5 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు ?
- రైతులకు రూ.150 కోట్ల మేర లబ్ధి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపి యాదవ్

**చింతకాని , జూన్ 05(జనం సాక్షి)**
మొక్కజొన్న రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చింతకాని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన గోపి యాదవ్, చింతకాని మండలంలో ఈ సీజన్‌లో సుమారు 6.5 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. నాగులవంచ సొసైటీ పరిధిలో 2.5 లక్షల క్వింటాళ్లు, చింతకాని సొసైటీ పరిధిలో 4 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న సేకరించగా, రైతులకు దాదాపు రూ.150 కోట్ల మేర ఆర్థిక లబ్ధి చేకూరిందన్నారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకుందని పేర్కొన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో రైతులు తమ పంటలకు సరైన ధర కోసం ఆందోళనలు చేస్తున్న సమయంలో



తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చినప్పటికీ రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకుని కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించే అవకాశం కల్పించడం ద్వారా గిట్టుబాటు ధరకు భరోసా లభించిందని తెలిపారు.

వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని గోపి యాదవ్ అన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో పాటు పంట కొనుగోళ్లలో కూడా రైతులకు పూర్తి రక్షణ కల్పించడం ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పంట పండించే ముందు పెట్టుబడి సహాయం నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశలో రైతుకు అండగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, చింతకాని సొసైటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచమూర్తి రామకృష్ణ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 5 ( జనం సాక్షి )**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపర్డెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడేడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్క్యులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, 2026– 27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్క్యులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం

## మొక్కలు నాటిన సారపాక సర్పంచ్, ఉప సర్పంచ్

**బూర్గంపహాడ్ జూన్ 05 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి జి రవికుమార్, వార్డు మెంబర్లు మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డ), పాటి అశోక్, బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ నేత పూలపెల్లి సుధాకర్ రెడ్డి పలువురు పాల్గొని పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, కాలుష్య నివారణ కొరకు చెట్లను నాటడం అత్యావశ్యకమన్నారు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెట్లను పెంచక పోతే మానవాళి మనుగడకు పెద్ద ముప్పు అని, ప్రభుత్వాలతో పాటుగా ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. "వృక్షో రక్షతి రక్షితః" చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంగి లాలయ్య, గుంటక శేషి రెడ్డి, మల్లి కృష్ణ, బర్మావత్ రాంబాబు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, కార్యనిర్వాహణాధికారి, పాలకవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య



**టేకులపల్లి,జూన్ 5(జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వాసం కృష్ణయ్య అన్నారు. శుక్రవారం కేఓసీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ (కేఓసీ)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమా నికి కే.ఓ.సి మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ కృష్ణయ్య హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కే.ఓ.సి అధికారులు,ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు అందరు కలిసి రక్షణ ప్రతిజ్ఞ, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఏక్ పేడ్ మా కే నామ్" అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా ఈ రోజు పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మన చుట్టూవున్న పర్యావరణాన్ని కాపాడటంలో మనవంతుగా పరిసరాలతో పాటు మన మనసులను శుద్ధి చేసుకోవాలని, అలాగే ప్రతిమనిషి ఒక్క నిముషం ప్రకృతిని కాపాడటం కోసం మనవంతుగా కృషి చేయాలనీ మనము పీల్చే గాలి స్వచ్చంగా ఉండేలా చుసుకోవాలని అందుకై చెట్లను విరివిగా నాటి వాటిని పరిరక్షించుకోవాలని అన్నారు, ముఖ్యంగా మనం నిత్యం వాడే వస్తువులలో ఫ్లాస్టిక్ ని సాద్యమైనంతగా దూరంగా ఉంచాలన్నారు. పర్యావరణ రహిత సమాజాన్ని రాబోయే తరానికి అందించడానికి అందరు కృషి చేయాలనీ అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగల అధిపతులు ఇతర అధికారులు కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని కోరారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, పెట్రోల్? డీజిల్ వాహనాల వినియోగాన్ని తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల తవ్వకాల వల్ల ప్రభావిత మైన ప్రాంతాల్లో తిరిగి పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని దట్టమైన అడవులుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రకృతి పరిరక్షణ, హరితాభివృద్ధి, కార్బన్ ఉద్గారాల తగ్గింపులో సింగరేణి సంస్థ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 7న కోయగూడెం ఓ.సి. ఉద్యోగులకు పర్యావరణ అంశాలపై వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఏరియా ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ సతీష్ కుమార్, కేఓసీ పర్యావరణ అధికారి నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. అశోక్, గుర్తింపు సంఘం నుంచి బి.బాలాజీ, హరి సింగ్ ప్రాతినిధ్యసంఘం నుంచి బి.నాగేశ్వర రావు, సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# అంతమ్మగూడెం కాలుష్య సమస్యపై మంత్రికి గ్రామస్తుల వినతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 5 (జనం సాక్షి):**



మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో రసాయన పరిశ్రమల వల్ల జరుగుతున్న కాలుష్య సమస్యపై బాధిత గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రిని గ్రామస్తులు కలిసి తమ సమస్యలను వివరించారు. పరిశ్రమల కాలుష్యం వల్ల ఆరోగ్య, పర్యావరణ సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. హాజలో ల్యాబరేటరీ సహా పరిసర పరిశ్రమల నుండి వస్తున్న రసాయన వాసనలు, విషవాయువులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను పరిశీలించి వారం రోజుల్లో సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యం, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చూపుతామని మంత్రి కొండ సురేఖ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలుష్య బాధిత బాలుడు రావుల శశికిరణ్, అంతమ్మగూడెం కాలుష్య విముక్తి పోరాట సమితి అధ్యక్షులు గుమ్మి దామోదర్ రెడ్డి, సభ్యులు దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రభ, ధనలక్ష్మి, బాల్ రెడ్డి, రాంరెడ్డి, నరసింహ చారి, మహేష్, పక్కీరు రేణుక, శారదమ్మ, ముత్తమ్మ, అండాలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# తమపై అసత్య ఆరోపణలు సరికాదు

## దళితులమని చిన్న చూపు

## రాజకీయ లబ్ధి కోసమే:సర్పంచ్ జంగిలి సునీత

**మునుగోడు, జూన్ 5, (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుండ్లూరి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయలేదన్న ఆరోపణలను సర్పంచ్ జంగిలి సునీత ఖండించారు. శుక్రవారం మండల ఎంపీడీవో విజయభాస్కర్, తాహాశిల్దార్ నరేష్ లకు గ్రామ పాలకవర్గంతో కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆమె స్పందిస్తూ వాస్తవాలను మీడియా ముందుకు తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశామని పేర్కొన్నారు. దళితుడు అయిన తన భర్త పై కొంతమంది అధికారులు, అధికార పార్టీ నాయకులు కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జెండా ఎగరవేసే సమయంలో గన్నేరు చెట్టుకొమ్మ అడ్డుగా రావడం వల్ల దానిని పక్కకు తప్పించే క్రమంలో జరిగిన సంఘటనను కొందరు వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారని ఆమె వివరించారు. గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా గ్రామపంచాయతీ అభివృద్ధినీ అడ్డుకోవాలని ఉద్దేశంతోనే కొంతమంది వ్యక్తులు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధమైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గ్రామానికి తన భర్త జంగిలి సాంబయ్య గతంలో ఐదు సంవత్సరాలు ఉపసర్పంచ్ గా నిరంతరం సేవలందించిన విషయం గుర్తు చేశారు. తమ భర్త సేవలను ప్రజలు ఆదరించే జనరల్ మహిళా కోటలో తనను సర్పంచ్ గా ఎన్నుకున్నారని అన్నారు. ఓర్వలేకనే కొంతమంది నాయకులు పనిగట్టుకుని అసత్య ప్రచారాలు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆరోపణన వల్ల మానసిక వేదనకు గురువుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం

**యాదగిరిగుట్ట టెంపుల్ జూన్ 5 (జనంసాక్షి)**

శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.



# దొండపాడు గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దొండపాడు గ్రామపంచా యతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నోముల మల్లయ్య కుంట దగ్గర మొక్కలు నాటడం జరిగింది,కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాల ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,పిఎసిఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పత్తిపాటి విజయ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. సైదులు,మాజీ ఉప సర్పంచ్ మధిర వెంకటరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి,హెల్త్ డిపార్ట్మెంట్ ఎయన్ఎం లు,ఆశ కార్యక ర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పంచాయ తీ కార్మికులు,టీచర్లు,వార్డ్ సభ్యులు పంట రామలింగారెడ్డి,పోటు కవిత,స త్యావతి,రాజేశ్వరి,అల్లా భక్షి, గ్రామ ప్రజలు తోట గోపాల్ రావు,నర సింహ,మాదా మట్టేష్,సాలె కొండయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు ఇవ్వాలి

రాజాపేట జూన్ 5( జనం సాక్షి)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వేసవి కార్మిక సంఘం కి 12 వేల ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్ డిమాండ్ చేశారు శుక్రవారం రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో ఉపాధి కూలీల సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలు వంద రోజులు పూర్తయిన వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 ఇస్తానని చెప్పిన అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలుగా వస్తున్న అమలు చేయలేదని వెంటనే అరత కలిగిన వ్యవసాయ కుటుంబానికి అన్నిటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని కోరారు ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఇచ్చి 16 రకాల నిత్యవసర సరుకులను అందించాలన్నారు వైఎస్ఆర్ కార్మిక కుటుంబానికి ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని అన్నారువ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీస్తూ గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీని ఈ ప్రభుత్వం ఉరితీస్తుందని మండిపడ్డారు భూమి కూలీ బతుకు బరువు కోసం పోరాడుతున్న పేదల హక్కులను హరించే ఏ చట్టం అయినా కార్మికులంతా తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కట్ట రవికుమార్ అధ్యక్షులు గంధ మల్ల రాజయ్య గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మధులత,వల్లూరి జగన్,రాజశేఖర్,బిక్షపతి బాలయ్య,ఐలయ్య భారతమ్మ,బలమని చిట్యాల భారతమ్మ,వాణి, వైష్ణవి, కొంగరి రవ్య, మేడి శైలజ,కత్తుల అంజిరెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపురంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన

**బీబీనగర్ (జనంసాక్షి):**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం, నియంత్రణ, పరిశుభ్రత, మొక్కల పెంపకం, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్ , వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి, జక్కి నగేష్, పొట్ట మంగమ్మ, గుంటిమిది విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి కవిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుద్రవెల్లి-జూలూరు మూసీ బ్రిడ్జి పనులను చేపట్టాలి

**బీబీనగర్ (జనంసాక్షి):**



బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి?జూలూరు గ్రామాల మధ్య మూసీ నదిపై నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని డీఎస్పీ పార్టీ మండల నాయకులు పొట్ట నరేష్ కోరారు. నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యంత అవసరమైన బ్రిడ్జి నిర్మాణం సంవత్సరాలుగా పూర్తికాకపోవడం దురదృష్టకరమని, వర్షాకాలంలో మూసీ నదికి వరదలు వచ్చిన ప్రతిసారి రాకపోకలు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల సమయంలో ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పనులు ప్రారంభమయ్యేలా చొరవ చూపినప్పటికీ ప్రస్తుతం మళ్లీ పనులు నిలిచిపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్ సమస్యలను పరిష్కరించి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలి

## టీ యూ డబ్ల్యూ జే ( ఐజేయు )

## ఆధ్వర్యంలో డి ఈ ఓ కు వినతి పత్రం అందజేత

**నల్లగొండ ప్రతినిధి,జూన్ 5,(జనం సాక్షి):**

నల్గొండ జిల్లాలో వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని టి యు డబ్ల్యూ జె ( ఐ జె యూ ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుచున్న జర్నలిస్టు పిల్లలు వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారని అన్నారు.ప్రవేటు పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో ఆ ఫీజులను చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుచున్నారు. పాఠశాల మేనేజ్మెంటు వారు ఫీజులు చెల్లించాలని వత్తిడి చేయడంతో కొందరు విద్యార్థిని విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే విద్యను నిలుపుదల చేయుచున్నారు. జర్నలిస్టు కుటుంబంలోని ఒకరికి పూర్తి రాయితిని, ఇంకొకరికి 50%, మరొకరి 30% రాయితీని ఇతర జిల్లాలో కల్పించడం జరుగుచున్నది.కావున మన నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీని కల్పించగలరని అదేవిధంగా వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయగలరని కోరుచున్నాము. వినతి పత్రం అందజేసిన వాళ్ళు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్ , సంఘం నాయకులు మాదరి యాదగిరి, ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బోజు మదనాచారి,ఉపాధ్యక్షులు గంగాధర వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు వంగాల శ్రీనివాసరెడ్డి ,ఎండి సయ్యద్ , పిట్టల రామకృష్ణ ,దశరథ ఉయ్యాల లింగయ్య డిఎస్ యాదవ్,దొటి శ్రీనివాస్, సోమచంద్రశేఖర్ , పి అశోక్ కుమార్ ,వుర రమేష్ ,ఎస్ రాంప్రసాద్ , టి శంకర్ పాల్గొన్నారు.



# చింతపల్లి ఎస్‌బీఐలో భారీ క్రాప్ లోన్ అక్రమాల కలకలం?

## భూమి లేని ఖాతాదారుల పేర్లపై లక్షల రూపాయల రుణాలు

**చింతపల్లి, జూన్ 05(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖలో భారీ స్థాయిలో క్రాప్ లోన్ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెలువడడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. ఖాతాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సుమారు 70 నుంచి 80 మంది పేర్లపై వ్యవసాయ రుణాలు మంజూరు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, తమకు ఎలాంటి వ్యవసాయ భూమి లేకపోయినా, నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించి వారి పేర్లపై ఒక్కొక్కరికి సుమారు రూ. 1.50 లక్షల వరకు క్రాప్ లోన్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రుణాలు 2024 సంవత్సరంలో మంజూరైనట్లు సమాచారం. అయితే ఇటీవల బ్యాంకు నుంచి రుణ బకాయిలకు సంబంధించిన నోటీసులు రావడంతో బాధితులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అప్పుడే తమ పేర్లపై లోన్లు ఉన్నాయనే విషయం తెలిసిందని వారు వాపోతున్నారు. తాము ఎప్పుడూ రుణాల కోసం దరఖాస్తు చేయలేదని, భూమి కూడా లేదని చెబుతున్నారు. ఈ




వ్యవహారంలో అప్పటి బ్యాంకు మేనేజర్ రామాంజనేయులు హయాంలోనే రుణాలు మంజూరైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై బ్యాంకు అధికారుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ఇంత పెద్ద సంఖ్యలో ఖాతాదారుల పేర్లపై అనుమానాస్పద రుణాలు ఎలా మంజూరయ్యాయనే అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు



స్పందించి నిజానిజాలు వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కనగల్లు, జూన్ 5 (జనం సాక్షి)
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు కోహెడ గ్రామంలో రైతుల సౌకర్యార్థం కోసంఏర్పాటు చేస్తున్నపండ్ల మార్కెట్ ను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతున్నందున నల్లగొండ నియోజకవర్గంలోని రైతు సోదరులందరూ స్వచ్ఛందంగా ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చింతలపాలెం అడవిలో చెట్లు నాటే కార్యక్రమం



**చింతలపాలెం(జనంసాక్షి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం?2026 సందర్భంగా చింతలపాలెం మండలం క్రిష్టపురం సమీపంలోని చింతలపాలెం రిజర్వ్ ఫారెస్ట్‌లో 1 హెక్టారు విస్తీర్ణంలో అధిక సాంద్రత మిశ్రమ వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి దామోదర్ రెడ్డి,అటవీ శ్రేణి అధికారి ఆదిత్య,ఎస్‌హెచ్‌ఓ పరమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతిని ధులు,ఉపాధి హామీ కూలీలు,స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.



# మొక్కలే జగతికి ప్రాణం

**మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి**

**జూనియర్ సివిల్ జడ్జి, మొహమ్మద్ గౌస్ పాషా**

**తుంగతుర్తి జూన్ 5 (జనం సాక్షి)**
మొక్కలు మానవ మనుగడకు ప్రాణమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా అన్నారు, శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూనియర్ సివిల్ కోర్టు కోర్టు ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు, వృక్షో రక్షతి రక్షితః అంటే వృక్షాలను మనం రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయని అన్నారు, చెట్లు నాటడం వల్ల మానవ మనుగడకు భూమిపై సమతుల్యతకు చెట్లు నాటడం అత్యంత అవసరమని అన్నారు, చెట్లు నాటడం వల్ల మనం పీల్చుకునే స్వచ్ఛమైన గాలిని ఇచ్చి కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకుంటాయని అన్నారు, వర్షాలు పడటానికి భూగర్భ జలాలు పెరగడానికి మరియు కాలుష్య నివారణకు చెట్లు ఎంతో సహాయపడతాయని అన్నారు, అందరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, న్యాయవాదులు తాళ్లపల్లి సత్యనారాయణ, రాజా రామ్, ప్రతాప్, వజీర్, వెంకటేశ్వర్లు, నాగరాజు తో పాటు పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గా ఎన్నికైన సాముల రాంరెడ్డి కి ఘన సన్మానం

## మాజీ జెడ్పిటిసి : కొప్పుల సైదిరెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, జూన్ 5 (జనంసాక్షి):**
ఇటీవల జరిగిన హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన టీటీడి బోర్డు మాజీ సభ్యులు, పట్టణ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ని ఆదివారం హుజూర్ నగర్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించినట్లు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు సాముల మట్టారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ఉస్తేల గురువారెడ్డి, బిఆర్ఎస్ యువజన నాయకులు అన్నెం కేశవ్ రెడ్డి కనుకుంట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**కనగల్లు, జూన్ 5 (జనంసాక్షి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని రేగట్టే గ్రామంలో ని శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి మాట్లాడుతూ విరివిరిగా మొక్కలను బాధ్యతగా పెంచినట్లయితే స్వచ్ఛమైన గాలిని ఇవ్వడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పి బిక్షం, తిరందాస్ కనకయ్య, దాసరి వెంకన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణానది నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపేందుకు రైతుల అభ్యర్థన

**పాలకీడు, జూన్,05 (జనంసాక్షి )**
మండలంలో గుండ్ల పహాడ్ చెరువును కృష్ణ నీళ్లతో నింపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల అభ్యర్థన మేరకు శుక్రవారం డి ఈ నవికాంత్ ఇరిగేషన్ అధికారులతో కలిసి రైతుల అభ్యర్థనను పరిశీలించారు. జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా అలింగాపురం డి.సి.3 నుండి గుండ్ల పహాడ్ చెరువుకు నీళ్లు అందించవచ్చని.కానీ కాలువ తీసేందుకు రైతులు సహకరించాలని అన్నారు. అనంతరం పాలకీడు మండలం మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్. గుండ్ల పహాడ్ ఉప సర్పంచ్ ఎండి వాజిద్. మాట్లాడుతూ. జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణ నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపితే ఐదు గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు నీళ్లు ఉపయోగపడడమే కాకుండా గ్రౌండ్ వాటర్ పెరిగి గ్రామాల్లో ఉన్న బోర్లకు నీళ్లు అందుతాయని దీంతో తాగునీటి సమస్య కూడా తీరుతుందని ఇరిగేషన్ అధికారులకు వివరించారు. తక్షణమే రైతుల అభ్యర్థన మేరకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అవసరమైతే త్వరగా పనులు ప్రారంభించేందుకు రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మఠంపల్లి మండలం పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాబు,మాలమంటి సత్యనారాయణ,జల నాగయ్య. అమరారపు, ఇశ్రాయేల్, షేక్ మౌలానా షేక్ ఇస్మాయిల్, చోటేమియా,తదితర రెతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ○పురపాలక సంఘం చైర్మన్ చింతల చంద్రారెడ్డి ○ఘనంగాప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ

హాలియా, జూన్ 5 జనంసాక్షి:
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించా లని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకర మైన వాతావరణాన్ని నిర్మించ వచ్చన్నారు. పురపాలక సంఘం కమిషనర్ కే. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారానే పర్యావరణాన్ని కాపాడి కాలుష్యాన్ని నియంత్రించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్, ఎనిమిదో వార్డు సభ్యుని సలహాదారు మజహార్ మొయినుద్దీన్, తొమ్మిదో వార్డు సభ్యురాలు చెరుపల్లి ముత్యాలు, సహనియుక్త సభ్యుడు ఎండి రషీద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, పుర పాలక సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# కెమెరా కళ్లతో వార్తలకు జీవం పోసిన జాకీర్ హుస్సేన్‌కు ఘన సన్మానం

## జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రెస్ ఫోటోగ్రాఫర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**భువనగిరి, జూన్ 5 (జనం సాక్షి)**
జర్నలిజం రంగంలో తన అద్భుతమైన ఛాయా చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ ప్రెస్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ జాకీర్ హుస్సేన్‌ను మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ (ఎంఎజేఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ యాదాద్రి-భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షుజాఉద్దీన్ మాట్లాడుతూ, మహ్మద్ జాకీర్ హుస్సేన్ జర్నలిజం రంగంలో ప్రెస్ ఫోటోగ్రాఫర్‌గా విశిష్ట సేవలు అందిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని కొనియాడారు. ఆయన తీసిన చిత్రాలు కేవలం వార్తలకు మాత్రమే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేసే ముఖ్యమైన సాధనంగా నిలుస్తున్నాయని అన్నారు. జిల్లాలోని జర్నలిసు ్టలకు ఆయన ఛాయాచిత్రాలు ఎంతో ఉపయోగపడు తున్నాయని, తన వృత్తిపరమైన నిబద్ధతతో జర్నలిజం అభివృద్ధికి కీలకంగా తోడ్పడుతున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియాబానీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్, జర్నలిస్ట్ ఇంతియాజ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని జాకీర్ హుస్సేన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



### నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్స్ కు ఎంపికైన విద్యార్థులు

**నేరేడుచర్ల, జూన్ 05(జనంసాక్షి )**
నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్స్ (ఔఓఓూ) కి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల 8 వ తరగతి కి చెందిన,6 గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మధు తెలిపారు. ఎంపిక అయినా విద్యార్థులు, ఆర్. శశి ప్రియా,అబ్దుల్ దిల్షాద్, టీ .సాయి తేజ,జి .రాంచరణ్, షేక్. ఇంతియాజ్,.పి సాగర్. వీరికి 9వ ,10వ తరగతులలో ,ఇంటర్ 2 సంవత్సరాలు కలిపి , మొత్తం నాలుగు సంవత్సరాలకు గాను ఒక్కొక్కరికి సంవత్సరానికి 12000 చొప్పున మొత్తం 48000 స్కాలర్షిప్స్ గా అందనున్నాయి. కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్స్ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



### పీఎం టీజీఎంఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చింతపల్లి, జూన్ 05(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని పీఎం టీజీఎంఎస్ మోడల్ స్కూల్ లో 2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆముత్తల్ జమాల్ అస్రా తెలిపారు.. ఆమె మాట్లాడుతూ ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు తమ తల్లి దండ్రులతో కలిసి అవసరమైన ధ్రువపత్రాలతో పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.





### పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని 25 వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారంతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా 25 వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలవకుండా మురికి కాలువలు తీయించడం జరుగుతుందని, దోమలు క్రిములు, కీటకాలు చేరకుండా బ్లీచింగ్ చల్లించి, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని తెలిపారు. ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడానికి ముఖ్యంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటూ, చెత్త ఆటో చెత్తని వేస్తూ ప్రజలందరూ సహకరించాలన్నారు.





### స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గా ఎన్నికైన సాముల రాంరెడ్డికి ఘన సన్మానం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
ఇటీవల జరిగిన హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన అమరవరం గ్రామానికి చెందిన టీటీడి బోర్డు మాజీ సభ్యులు, హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాముల రామిరెడ్డిని శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, అమరవరం మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పిఏసీఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు సాముల మట్టారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉస్తేల గురువారెడ్డి, బిఆర్ఎస్ యువజన నాయకులు అన్నెం కేశవ్ రెడ్డి, కనుకుంట్ల సతీష్ తదితరులు ఉన్నారు.

### ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

**నేరేడుచర్ల జూన్ 05( జనంసాక్షి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో ఆవరణలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి,తో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 09 వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మున్సిపల్ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### చింతలపాలెం మండలంలో మూడు ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీ

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండలంలోని వజినేప ల్లి గ్రామంలోని యూపీఎస్,దొండపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ పాఠశాల,చిం తలపాలెం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్,ఆ యా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు ఎంఈఓ ఎన్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థు లు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ధర ఖాస్తుల స్వీకరణ జూన్ 6 నుంచి 10 వరకు కొనసాగుతుందని,ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పాఠశాలలు లేదా మండల విద్యాశాఖ కార్యాలయం లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

### ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, జూన్ 05 (జనం సాక్షి )**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కె అనిత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని ముఖ్యంగా ఇంటింటికి గడపగడపకు విద్యాలయాల్లో, కార్యాలయాల్లో మొక్కలు నాటాలని అంతేకాకుండా ప్లాస్టిక్ ని నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ కెవిఎస్ హరీష్ బాబు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ మరియు సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, గట్టు ఇంద్రవరప్రసాద్, ఏ జి పి నేమ్మికంటి రమాశంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సన్నాయిల ఉమామహేశ్వర్ వనం జగదీశ్వర్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి, న్యాయవాదులు మాడెం రాములు, శ్రీకాంత్, గణేష్, సాయి, శంకర్, వెంకన్న, ఇద్దయ్య మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



### వరి కొయ్యలను కాల్చవద్దు

#### పొలములోనే కల్యాదున్నాలి

కనగల్లు, జూన్ 5 (జనం సాక్షి)
మండలంలోని కురంపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ పాల్గొని ఆ గ్రామ రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే వాయు కాలుష్యం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని శు క్రవారం వారికి అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కళ్యదుల్ని సూపర్ చల్లిలతో పొలములోని నశించి సేంద్రియ కర్బనం రూపంలో అందుతుందన్నారు. రైతులు పచ్చి రొట్టె ఎరువులు వాడితే నత్రజని విలువలు పెరిగి భూమి సారవంతంగా ఉంటుందన్నారు భూ అవశేషాలను తగులబెట్టితేభూమాతను, పర్యావరణాన్ని మన భవిష్యత్తును కాల్చుకున్నట్లేనని ఏవో గుర్తు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**●మొక్కే మనిషి ప్రాణం- పర్యావరణమే భవిష్యత్ - తహసిల్దార్**

**●కాలుష్య నివారణకు - భవిష్యత్తు తరాలకు మొక్కలు నాటాలి**

**●పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎం.ఆర్.ఓ**

**మణుగూరు, జూన్ 05 ( జనంసాక్షి):**
రోజురోజుకూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భూగర్భ జలాల తగ్గుదల, పెరుగుతున్న ఎండ తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటాలని మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరు మండలం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోజు రోజుకు జనాభా పెరుగుతోంది..భూమి వేడెక్కుతోంది? గాలి కలుషితమవుతోంది? నీరు కనుమరుగవుతోంది. ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ఎంపిక కాదు అత్యవసరం. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఫలితం ఉండదు. ప్రతి ఇల్లు ఒక చెట్టు, ప్రతి కార్యాలయం ఒక వనంగా మారితేనే భవిష్యత్ తరాలకు శ్వాసించే గాలి దక్కుతుంది. నాటిన మొక్కను పెంచే బాధ్యతను తీసుకున్న రోజే నిజమైన పర్యావరణ పరిరక్షణ ప్రారంభమవుతుందని అన్నారు."మొక్కలు నాటడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే నేటి తరం బాధ్యతగా ముందుకు రావాలి. ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయం, ప్రతి ప్రభుత్వ సంస్థలో కనీసం ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయతీలు సమన్వయంతో వన మహోత్సవం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. అలాగే నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు.పర్యావరణ పరిరక్షణలో





భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా నియంత్రించడం, నీటి వృథాను నివారించడం వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతన్నకే నష్టం

## సమాజంలో రైతన్నంగా జీవించడమే కష్టం

**వలిగొండ, జూన్ 5 (జనంసాక్షి)**
ఆరు గాలలు కష్టపడితేనె నోటిలోకి ఇంత ముద్ద తినే రైతన్న భూమినే నమ్ముకొని చెమట చుక్కలు చిందుస్తు ఎండనక ,వనానక దుక్కి దున్ని నేల సాగుచేసి రేపటి పంట కోసం అహర్నిశలు కంటి మీద కునుకు లేకుండా దేశ సైనికుడి వలే పంట చేతికి వచేదాకా ఎదురు చూస్తుంటాడు కాని కాలం అనే మహమ్మరి రైతుని కన్నీళ్ల పాలుచేస్తుంది. రైతు గెలిస్తేనే పండుగ దేశానికి నిజమైన అస్థిరత. జరిగిన నష్టాన్ని పై వెంటనే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆ రైతన్నలు కోరుతున్నారు.



## అమ్మపేరుతో ఒక మొక్క నాటండి:ఎంపిడివో



**చింతపల్లి, జూన్ 05(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సుజాత తమ మాతృమూర్తి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కూలీలతో కలిసి మొక్కలు నాటిన ఆమె, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల పేరుతో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుంటూ, గ్రామాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. మొక్కలు మన జీవనాధారమని, ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో శౌరి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లంకి రవి, కూలీలు తదితరులు పాల్గొన్నారు..

# అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం

**వలిగొండ, జూన్ 5( జనం సాక్షి )**
మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరున మొక్కలు నాటే కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రబారి పార్టీ జిల్లా కార్యదర్శి వైజయంతి ముఖ్యఅతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని ప్రతి ఒక్కరు విధిగా తమ తల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.అందుకు అనుగుణంగా నేడు మండల కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. భూమి మన చుట్టూ ఉన్న పరిసరాలు కలుషితం కాకుండా ప్రతి పౌరుడు విధిగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి , బిజెపి జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, కనతాల అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, మైసొల్ల రామ నర్సు, రావుల పద్మా రెడ్డి, మండల



పదాధికారులు మందుల నాగరాజు, గంగాధరి దయాకర్, వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్ కుమార్, మండల నాయకులు దయ్యాల వెంకటేష్, మైసోల చిన్న మచ్చ గిరి, కీర్తి వెంకటేశం, రేగు శ్రీధర్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ బాలాజీ స్వామివారికి ప్రత్యేక పూజలు

## భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహణ

## భక్తులతో కళకళలాడిన అన్నపురెడ్డిపల్లి బాలాజీ దేవస్థానం

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 5 (జనంసాక్షి)**



అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆదేశాల మేరకు వేద పండితుల ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన సుదర్శన హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. హోమం ద్వారా లోకక్షేమం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సస్యశ్యామలత్వం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణలు చేసి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. శ్రవణ నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజుగా భావించబడుతుందని, స్వామివారిని దర్శించుకోవడం వల్ల విశేష ఫలితాలు లభిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు.కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేశారు. "గోవిందా... గోవిందా..." నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, భక్తుల కోలాహలంతో దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జై శ్రీ బాలాజీ.

# చలో ఢిల్లీ బంజారా ఆదివాసులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**●ఆదివాసి,బంజారా సమస్యలపై జాతీయ స్థాయిలో వినతి**

**●ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, ఏఐబీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి డాక్టర్ భట్టు నాగేశ్వ రరావు వెల్లడి**

**కామేపల్లి, జూన్ 5 (జనంసాక్షి):**
వెనుకబడిన,నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆదివాసి,గిరిజన విద్యార్థుల విద్యా హక్కులు, భూహక్కులు,బంజార భాష అభివృద్ధి కోసం నిర్వహించి తలపెట్టిన "చలో ఢిల్లీ"బంజారా ఆదివాసులు కార్యక్రమం నికి పిలుపునిచ్చిన డాక్టర్ బట్టు నాగేశ్వరరావు బట్టు వెంకన్న.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ జాతీయ చైర్మన్ విక్రాంత్ భూరియాను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, ఏఐబీఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు కలిసి పలు కీలక సమస్యలను వివరించారు.వెనుకబడిన గిరిజన,ఆదివాసి విద్యార్థుల కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్, బేగంపేటలలో శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టాలని, ప్రస్తుతం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్ల బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీల నుంచి తొలగించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని విజ్ఞ ప్తి చేశారు.అదే విధంగా అమ్మ



పాలెం,కామేపల్లి మండలం గరిడేపల్లి,రాజు తండా,తాసిల్దార్ బంజారా,డోర్నకల్ తదితర మారుమూల ప్రాంతా ల్లో రైల్వే శాఖ ప్రతిపాదించిన లూప్ లైన్‌ల కారణంగా సుమారు 200 ఎకరాలకు పైగా నిరుపేద ఆదివాసి రైతుల భూములు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. నిరుపేదల భూములను స్వాధీనం చేసుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని, లేకపోతే వేలాది మంది రైతులు,కార్మి కులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.అలాగే బంజారా భాషను భారత రాజ్యాంగం లోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డాక్టర్ భట్టు వెంకన్న కోరారు.ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ విక్రాంత్ భూరియా మాట్లాడు తూ నిరుపేదల సమస్యలను"గల్లీ నుంచి ఢిల్లీ వరకు" తీసు కువెళ్లి ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో భట్టు వెంకన్న,భట్టు నాగేశ్వరరావు సోదరులు చేస్తున్న సేవలను ప్రశంసించారు.వీరు నిజమైన సామాజిక సేవకులని కొనియా డారు.అనంతరం డాక్టర్ భట్టు వెంకన్న విక్రాంత్ భూరియాను శాలువాతో సన్మానించి,పుష్ప గుచ్ఛం అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఇరువురు సోదరులు సమర్పించిన వినతి పత్రాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జాతీయ నాయకత్వం హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో ఆ దివాసి జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్, కోటియా నాయక్, ప్రహ్లాద్ రాథోడ్,చంటి నాయక్ తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆదివాసి,బంజారా నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు శుక్రవారం విలేకరులకు తెలిపారు.

# భద్రాద్రిలో పాటల పోటీలు విజయవంతం

❍ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు

❍ సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన పోకల శ్రీనివాస్



**భద్రాచలం జూన్ 05 (జనంసాక్షి)**
భద్రాచలంలో గాన గంధర్వులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80 వ జయంతి సందర్భంగా భద్రాద్రి స్వరాంజలి ఆధ్వర్యంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల గాయనీ గాయకులకు పాటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ట్రాక్ మీద మాత్రమే బాలు సోలో పాటలు పాడి శ్రోతలను అలరించిన సుమారు 50 మంది గాయనీ గాయకులు ఈ పాటల పోటీలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. పాటల పోటీలలో గెలుపొందిన 10 మంది విజేతలకు క్యాష్ ప్రైజ్ బహుమతులు బాలు జ్ఞాపిక మెమెంటోలను ఎమ్మెల్యే అందచేశారు. పూనం కృష్ణ దొర, తిప్పిన సిద్ధులు, తాండ్ర వెంకట రమణారావు, బీవీ రమణారెడ్డి, అనుమాండ్ల నాగరాజు, చల్లగుల్ల నాగేశ్వం ాావు, మణుగూరు కురీ నాగేశ్వరరావు, ఆవుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలు... పురుషుల్లో భద్రాచలానికి చెందిన మురళి ప్రథమ బహుమతి రూ. 15000, హైదరాబా?ద్ కు చెందిన వినయ్ కి రెండవ బహుమతి రూ. 10000, బూర్గంపహాడ్ మండలం రెడ్డి పాలెం గ్రామముకు చెందిన పెద్దిరాజు కు మూడవ బహుమతి రూ. 5000, మహిళల్లో విజయవాడకు చెందిన మాధవి కి ప్రథమ బహుమతి రూ. 15000, కృష్ణవేణి ద్వితీయ బహుమతి రూ. 10000, పూజారి జ్యోతి తృతీయ బహుమతి రూ. 5000 గెలుచుకున్నారు. మరో నాలుగు కన్సోలేషన్ బహుమతులు రూ. 2500 చొప్పున నలుగురు గాయనీ గాయకులు గెలుచుకున్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాడుతా తీయగాలో జడ్జిగా వ్యవహరించిన రాజబాబు, మరొక ప్రసిద్ధ సంగీత ఉపాధ్యాయులు జీవన్ కుమార్, సరళదేవి మరో సంగీత ఉపాధ్యాయురాలు విజేతలను ఎంపిక చేశారు. భద్రాద్రి స్వరాంజలి నిర్వాహకులు గాయకుడు రిపోర్టర్ పోకల శ్రీనివాస్ బాలు జన్మదినం సందర్భంగా పాటల పోటీలకు సహకరించిన అధికారులకు, పట్టణ ప్రముఖులకు,కళా పోషకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పట్టపగలు బంగారం వెండి నగదు చోరి



**కామేపల్లి,జూన్ 5 (జనం సాక్షి):**
కామేపల్లి మండలం పరిధిలోని రుక్కితండ గ్రామ పంచాయితీ సమీపంలో డోర్నకల్ టు కొత్త లింగాల ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పక్కన ఉన్న బానోత్ దానియ నివాసంలో గుర్తు తెలియని దొంగలు ఉదయం 10 గంట సమయంలో 50గ్రాముల బంగారం, 10 గ్రాములు వెండి ,5వేలరూపాయాల నగదు అపహరించినట్లు బాధితుడు ధానియా కామేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.స్పందించిన ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.వెంటనే క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు,పాద ముద్రలు సేకరించారు. దొంగలను త్వరలో పట్టుకుంటామని సొమ్మును రికవరీ చేస్తామని ఎస్సై విలేకరులకు తెలిపారు.

# న్యూఢిల్లీలో మారుమోగిన దేశ వీర జవానుల గీతం

**ఇండియన్ ఆర్మీ కమాండర్ సుఖేష్ వర్మ చేతుల మీదుగా భట్టు సోదరులకు అప్రిసియేషన్ అవార్డు ఘన సన్మానం**



**కామేపల్లి,జూన్ 5(జనంసాక్షి):**
భారతదేశ రాజధాని న్యూఢిల్లీ లోని 255 ట్రాన్సిట్ ఆర్మీ క్యాంప్‌లో నిర్వహించిన ఫేర్వెల్ కార్యక్రమం దేశభక్తి గీతాలతో మారు మోగింది.దేశ రక్షణ కోసం తమ ప్రాణాల ను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న వీర జవానుల త్యాగాలను కీర్తిస్తూ ప్రముఖ రచయిత, గాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ భట్టు వెంకన్న,టి.ఏ.సి సభ్యుడు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ప్రత్యేకంగా రచించిన దేశభక్తి గీతం కార్యక్రమానికి హాజరైన వందలాది మంది జవానులు, అధికారులు,దేశభక్తులను భావోద్వేగాలకు గురిచేసింది.సదర్ బజార్ కంటోన్మెంట్, ద్వారకా రోడ్‌లోని 255 ట్రాన్సిట్ ఆర్మీ క్యాంప్‌లో కమాండెంట్ సుఖేష్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టు సోదరులు ఆలపించిన గీతం దేశభక్తి జ్వాలలను రగిలించింది. ”భరతమాత సుపుత్రులారా...సరిహద్దుల్లో నిద్రలేని రాత్రులు గడిపిన వారలారా...మీ పాదాలకు వందనం...మిమ్మల్ని కన్న తల్లి పాదాలకు వందనం...జైహింద్ వీరులారా... జయహో మా సూర్యులారా...అంటూ సాగిన ఈ గీతం ప్రతి ఒక్కరి హృదయాలను తాకింది.అలాగే పాటలోని మరో భాగంలో జవానుల త్యాగాలను స్మరిస్తూ,”గుండెను రాయిగా మార్చి దేశ రక్షణకు నిలిచిన వీర జవానులకు...గర్భంలో మోసిన తల్లి కన్నీటిని గుండెలో దాచి...ఎండవానలు లెక్క చేయక ఎల్లలు కాపలా కాశిన వారికి... శత్రువు చూపు పడకముందే సింహగర్జన చేసిన వారికి...భరతమాత నుదుటిపై విజయ తిలకం దిద్దిన వారికి...అలాంటి బిడ్డలను కన్నతల్లి పాదాలకు శతకోటి వందనాలు...అంటూ డాక్టర్ భట్టు వెంకన్న రచించిన ఈ గీతం సభికుల ప్రశం సలను అందుకుంది.ఈ సందర్భంగా కమాండెంట్ సుఖేష్ వర్మ మాట్లాడుతూ డాక్టర్ భట్టు వెంకన్న,డాక్టర్ భట్టు నాగేశ్వరరావు సోదరులు సామాజిక చైతన్యం కోసం నాలుగు వేలకుపైగా పాటలు రచించి విశేష సేవలు అందించారని కొనియాడారు.దేశ రక్షణలో నిమగ్నమైన జవానుల పట్ల వారి ప్రేమ,గౌరవం అభినందనీయ మని పేర్కొన్నారు.ఇలాంటి కళాకారుల సేవలను భారత సైన్యం ఎప్పటికీ మరువదని తెలిపారు.అనంతరం భట్టు సోదరులకు అప్రిసియేషన్ అవార్డు,జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.స న్మానానికి ప్రతిస్పందిస్తూ డాక్టర్ భట్టు వెంకన్న మాట్లాడుతూ,“దేశ సరిహద్దుల ను కాపాడుతూ ప్రాణాలను సైతం త్యాగం చేసే జవానులే నిజమైన దేశభక్తులు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతల్లోనూ దేశ రక్షణ కోసం శత్రువులను ఎదుర్కొనే సింహాలు మన జవానులే”అని కొనియాడారు.ఈ అవకాశాన్ని కల్పించిన కమాండెంట్ సుఖేష్ వర్మ,సైనిక అధికారులకు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది జవానులు,అధికారులు,సిబ్బంది పాల్గొని దేశభక్తి గీతాలకు హర్ష ధ్వానాలు వ్యక్తం చేశారు.భట్టు సోదరులు ఆలపించిన గీతం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించింది.అని వారు తెలిపారు.

## గిరిజనులు,రైతుల సమస్యలను జాతీయ బిజెపి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు



**కామేపల్లి,జూన్ 5 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జాతీయ అధ్యక్షుడు సమీర్ ఓరామ్ ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వర రావు శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గిరిజనులు,రైతులు నిరుపేద విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన జాతీయ బిజెపి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రతిపాదిత మైన రైల్వే లూప్ లైన్ల నిర్మాణం కారణంగా వందలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు.ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 200 ఎకరాలకు పైగా సాగుభూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడు తుందని, రైతుల జీవనాధారాన్ని కాపా డేందుకు లూప్ లైన్ మార్గాన్ని ప్రభుత్వ భూముల ద్వారా ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా గిరిజన,బంజారా సమాజానికి చెందిన నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.బంజారా భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థుల కోసం శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టి మె రుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న పాల్గొని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా జాతీయ బిజెపి నాయకత్వం నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని కోరారు.ప్రజల్లో భారతీయ జనతా పార్టీ పై మరింత విశ్వాసం పెరిగేలా గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.దానిపై స్పందించిన సమీర్ ఓరామ్ రైతులు,గిరిజనులు, వి ద్యార్థులకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులతో, బిజెపిపార్టీ జాతీయ నాయకత్వం కేంద్రం మంత్రులు దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన వరకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## పెద్దగోపతిలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**కొణిజర్ల, (జనంసాక్షి) :**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి లో ప్రొఫెసర్ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ కరపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్క్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం యం.నర్సింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.మార్క్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని, కంప్యూటర్ విద్యతో పాటు విశాలమైన క్రీడా మైదానం కూడా అందుబాటులో ఉందన్నారు. యం.నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు ఉన్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని తెలిపారు. ఐక్యత, సామాజిక సమానత్వం ప్రభుత్వ బడుల్లోనే పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిపై ఉందన్నారు. కార్యక్రమంలో రమేష్, సి. హెచ్.వీరాస్వామి, కె.శ్రీలత, మాదినేని నరసింహారావు, జి.వెంకటేశ్వర్లు, చింతల రాంబాబు, ఇస్మాయిల్, బావ్‌సాన్, కెవిఎల్ నరసింహారావు, కటారి శ్రీనివాసరావు, యన్.శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, అంజనాదేవి, రాజేశ్వరి, మాధవి, శైలజ, లలిత, పుల్లారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## పర్యావరణాన్ని కాపాడుకుందాం : ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు క్రిష్ణవేణి



**కల్లూరు జూన్ 05 (జనంసాక్షి)**
ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి కల్లూరు లోని గ్రీన్ఫీల్డ్ మినీ స్టేడియంలో ప్లకార్డులతో ప్రచారం చేశారు .ప్లాస్టిక్ వద్దు క్లాతే ముద్దు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం. కాలుష్యాన్ని నివారించుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. మొక్కలు నాటాలి ఉష్ణోగ్రతను తగ్గించాలి చెట్లను నరకొద్దు ప్రకృతిని పాడు చేయవద్దు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంట నిర్మించుకుని భూగర్భ జలాలను కాపాడుకుందాం .చెత్తను నివారిద్దాం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం .పచ్చదనమే ప్రగతికి మెట్లు. గాలి, నీరు, శబ్ద కాలుష్యాన్ని నివారించు కుందాం అంటూ ప్రచరంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని,దీనివల్ల నీటి కొరత ఏర్పడుతుందని, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.,అడవులు కాపాడాలని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని,పరిశ్రమల్లో వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో పట్టణ ప్రముఖులు కట్టా గోపాలరావు,పీఈటీ వీర రాఘవయ్య,దోసపాటి శ్రీనివాసరావు,చావా శ్రీనివాసరావు, పాలడుగు జ్యోతి,నాగుబండి శ్రీనివాసరావు, రాయల సత్యనారాయణ, గంపల పద్మ,మేకల రవి, గొల్లమందల విక్టోరియ రాణి, నాగమల్లేశ్వరరావు, మోట మర్రి ప్రభాకర్,చారుగుండ్ల కిరణ్, వరలక్ష్మీ, గొల్లమందల వెంకటయ్య, పాలడుగు శ్రీనివాస గాంధీ,గుర్రం వెంకటేశ్వరరావు (శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ◆ప్రభుత్వం జర్నలిస్టులకు జీవనభృతి కల్పించాలి
- ◆ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర
- ◆ జీతభత్యాలు లేక దుర్భరంగా గడుస్తున్న జర్నలిస్టుల జీవితాలు
- ◆ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు కార్డులు వెంటనే ఇవ్వాలి
- ◆కేతావత్ భీల్యా నాయక్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**కొండమల్లేపల్లి, జూన్ 5 (జనంసాక్షి):**
జర్నలిస్టుల జీవితాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంట్లో ఈగల మోత బయట పల్లకీ మోత అన్న చందంగా మారిందని సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో చాలా మంది జర్నలిస్టులు సరైన గుర్తింపు, ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత లేక దయనీయమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జర్నలిస్టుల సమస్యలు నెరవేరుస్తామని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి రాగానే జర్నలిస్టులను విస్మరించారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జర్నలిస్టుల జీవితాలు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. అయినప్పటికీ జర్నలిస్టులకు సరైన గుర్తింపు పొందకపోవడం బాధాకరమన్నారు. కాలం ఒడిలో జర్నలిస్టుల జీవితాలు కరిగిపోతున్నాయి. పత్రికా యాజమాన్యాల కబంధ హస్తాల్లో నలిగిపోతున్నాయని ఎన్నో ఉన్నత చదువులు చదివి జర్నలిజం రంగాన్ని ఎంచుకొని పబ్లిక్ సర్వెంటుగా పనిచేస్తున్న ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు లేదన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారు తమ ఆరోగ్యాలు సైతం లెక్కచేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు తమ జీవితాలు అర్పిస్తున్నారు. కానీ మీడియా సంస్థలలో పని చేస్తున్న వారిలో 90 శాతం పైగా దుర్లభమైన జీవితాన్ని అనుభవిస్తుండడం దురదృష్టకరం అన్నారు. చాలీ చాలని జీతాలతో పిల్లలను సరైన చదువులు చదివించుకోలేక సొంత ఇళ్ళు ఎలాంటి వ్యాపారాలు లేక ఆర్థికంగా జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యం చేస్తే తగిన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఉద్యోగ రక్షణ లేక అష్ట కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. జర్నలిస్టులు అకస్మాత్తుగా అకాల మరణం చెందుతుండడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నప్పటికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు కార్డులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం మాటిమాటికి గడువులు పెంచుతూ జర్నలిస్టుల జీవితాలను ఆగం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిలకడలేని నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు నిత్యవసరాల ధరలు పెరగడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే జర్నలిస్టులు వారి అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హత ఉన్న అన్ని పత్రికల పాత్రికేయులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులకు సరైన గుర్తింపు ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లడం కష్టం అన్నారు. పాత్రికేయుల ఓట్లతో గెలిచినవారు పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడం వారి బాధ్యత అన్నారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే పాత్రికేయుల సమస్యలు మొదటగా పరిష్కరిస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎవరు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని జర్నలిస్టులందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు.



## ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

**బూర్గంపహాడ్ జూన్ 05 (జనంసాక్షి)**
ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించి మొక్కలు నాటడంపై దృష్టి సారించాలని మణుగూరు, అశ్వాపురం రేంజ్ ఎస్ఆర్ఓ సత్తాజ్ అలీ, డీఆర్వోలు కృష్ణ, ధనలక్ష్మి, వెంకట్రావులు అన్నారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ కలిసి సారపాక పుష్కరవనం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరగడంతో పాటు మంచి ఆక్సిజన్ ను మానవాళికి అందుతుందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం అలవాటు చేసుకోవాలని అప్పుడే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలనే బాధ్యతను గుర్తుచేస్తుందంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, మణుగూరు రేంజ్ బీట్ ఆఫీసర్లు బాబూరావు, ఎర్రయ్య, భీమ్చంద్, ఉపేందర్లలతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం కోర్టు ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**భద్రాచలం జూన్ 05 (జనంసాక్షి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం జె ఎఫ్ సి ఎం కోర్టు మేజిస్ట్రేట్ శివనాయక్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని హాజరయ్యి కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి మొక్కలు నాటడం ఎంతో అవసరమని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రెటరీ తాతాలలిత, లేడీస్ రిప్రజెంటిటివ్ ఎం తరుణి, సీనియర్ న్యాయవాదులు పేరాల నాగరాజు, బండారు అరుణ్ చంద్, పామరాజు తిరుమలరావు, రామ తిరుపతి, దాట్ల సంధ్య, కొత్తపల్లి రాంబాబు, విజ్జగిరి రవితేజ పాల్గొని మొక్కలు నాటారు. వీరితో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడడంలో న్యాయవాద సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు.

## అడవులను కాపాడుకోవాలి:ఎఫ్ డి ఓ, భవాని శంకర్

**ఎర్రుపాలెం, జూన్ 05 (జనంసాక్షి):** అడవులను కాపాడుకోవాలని ఎఫ్.డి.ఓ, భవాని శంకర్ పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలంలోని గుంటుపల్లి గోపవరం గ్రామంలో గల అటవిభూముల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వివిధ రకాల మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డివో భవాని శంకర్,ఎఫార్వో శ్రీనివాసరెడ్డి, ఎఫ్ఎస్వో లురామదాసు, ఫకీరయ్య, సాంబశివరావు, బీట్అధికారులు, రాజేందర్, నాగరాజు,సత్యకృష్ణ,లింగేష్,రమేష్,లలిత,విజయ, సర్పంచ్ వేల్పుల బెంజిమెన్, వనసంరక్షణ సమితి సభ్యులు తిరుపతిరావు,మాధవరావు,పెద్దరాములు,పంచాయితీ సెక్రటరీ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

